ప్రజాశక్తి

సోమవారం 5 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





తల్లిపాల ప్రాధాన్యత గుర్తించాలి

ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఇఒ లక్ష్మీ శా



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తల్లిపాలు శిశువునకు తొలి ఆరోగ్య టీకాలా పనిచేస్తుందని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు సిఈవో లక్ష్మీ శా పేర్కొన్నారు. ఆదివారం అఖిల భారత పిల్లల వైద్య నిపుణుల మండలి, కష్ణా జిల్లా వైద్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల అవగాహన నడకను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోని వివిధ వైద్య సంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐఎంఎ హాలు నుండి ప్రభుత్వ ఆస్పత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లిపాలు మాత్రమే చంటిబిడ్డకు అమతమన్నారు. అంతరాన్ని తగ్గిద్దాం, తల్లులందరు తల్లిపాలు ఇచ్చేలా మద్దతిద్దాం అనే నినాదంతో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య విషయంలో ప్రాధాన్యత అధికంగా ఇస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు ద్వారా బ్రెస్ట్ కేన్సర్ నివారణ చికిత్సకు సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో అఖిల భారత పిల్లల వైద్య నిపుణుల మండలి కష్ణా విభాగ అధ్యక్షురాలు డాక్టర్ యలమంచిలి సంధ్యా, కార్యదర్శి డాక్టర్ వి శ్రీదేవి, ఐఎంఎ విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ చలసాని ప్రమోద్, డాక్టర్ వెల్లంకి శ్రీదేవి, డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ పీవీ దుర్గరాణి, డాక్టర్ చందన తదితరులు ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



ధ్వంసమైన కారు

వైసిపి నేతపై హత్యాయత్నం

వార్త మెయిన్‌లో

తొలగింపులు...బెదిరింపులు

- స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు !
- నేడు విజయవాడ, మచిలీపట్నంలో సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో అంగనవాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, వెలుగు విఒఎ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్, పంచాయతీ తదితర కార్మికులను తొలగిస్తున్నారు. వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా చిరుద్యోగులైన స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయి. తమ తమ పార్టీల వారిని ఆయా ప్రభుత్వ స్కీంలలో నియమించుకునేందుకుగాను కొందరు కూటమి నేతలు... దశాబ్దాలుగా పనిచేస్తున్న వారి పొట్టకొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇప్పటికే ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో పలు ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న పలువురు చిరుద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా తొలగించారు. వెలుగు వివోఎలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, శానిటైజర్లు, ఉపాధి చట్టం ఎఫ్‌ఎలు, పంచాయతీల్లో పనిచేసే గ్రీన్ అంబాసీడర్లను తొలగించారు. ఈ విభాగాల్లో మరికొందరిపైన, అంగన్‌వాడీలు, ఆశల మెడపైన సైతం కత్తి వేలాడుతోంది. ఇది స్కీం వర్కర్లను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈనేపథ్యంలో రాజకీయ వేధింపులకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యాన స్కీం వర్కర్లు ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో, కృష్ణాజిల్లాకు సంబంధించి కలెక్టరేట్ సమీపంలోని ధర్నా చౌక్‌లో పెద్దఎత్తున ధర్నాలకు సిద్ధమయ్యారు.

తొలగింపులు... బెదిరింపులు...

కూటమి నేతల ఒత్తిడితో ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండంలో 32 మంది వివోఎలను తొలగించారు. కార్మిక చట్టాల ప్రకారం ఉద్యోగులు ఎవరైనా తప్పు చేస్తే మెమోలు ఇవ్వాలి. కార్మికుల నుండి వివరణ కోరాలి. కార్మికులు తెలిపిన సమాచారంపై సంతప్తి చెందకపోతే విచారణ చేయాలి. విచారణలో తప్పు జరిగిందని నిర్ధారణ అయితేనే తొలగించాలి. అయితే దీనికి విరుద్ధంగా వివోఎలను కేవలం నోటీసులు ఇచ్చి తొలగించారు. వత్సవాయి మండలం పెదమోదుగుపల్లి ఎంపిపి పాఠశాలలో 20 ఏళ్ల వంట ఏజెన్సీ నిర్వహిస్తున్న సాలె మేరీని తొలగించి టిడిపికి చెందిన పూజ కోటేశ్వరిని, అదే పాఠశాలలో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న బాగి శిరీషను తొలగించి ఆ గ్రామ మాజీ సర్పంచ్ సాలె రామకష్ణ తల్లి సాలె మల్లేశ్వరిని, జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ (మిగతా 2లో)



వడ్లమూడి నాగేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దేవేంద్ర, వి.ఉమామహేశ్వరరావు, పద్మ తదితరులు

ఉద్యమాల పాట 'వడ్లమూడి'

శతజయంతి సభలో ప్రజాకవి కె. దేవేంద్ర

వార్త 8లో

వ్యవసాయ పనులు ముమ్మరం

- ప్రజాశక్తితో ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ శాఖ జెడి నాగమణెమ్మ
- అందుబాటులో ఎరువులు
- పలు పథకాల పేర్లు మార్పు
- కౌలు రైతులకు గుర్తింపు కార్డుల లక్ష్యం 55,560





ప్రజాశక్తి - విజయవాడ : వివిధ రకాల పంటల సాగు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ డైరెక్టర్ (జెడి) సాకా నాగమణెమ్మ తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సాగు, పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ జెడి నాగమణెమ్మ ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : వ్యవసాయ సాగు పరిస్థితి ఎలా ఉంది ?

జిల్లాలో వ్యవసాయ సాగు ప్రస్తుతం ముమ్మరమైంది. రైతులు, కౌలు రైతులు పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. పంటల సాగుతో తీసుకోవాల్సిన మెళకువలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాము. ఎరువుల లభ్యత, మందులను పిచికారీ చేయాల్సిన పద్ధతులు, పంటల దిగుబడులు, మార్కెటింగ్ తదితర అంశాలపైనా అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న : ఖరీఫ్‌లో పంటల సాగు ఏలా ఉంది ?

జిల్లాలో ప్రధానంగా వరితోపాటు మిర్చి, పత్తి, మొక్క జొన్న, కూరగాయల పంటలు, పప్పుధాన్యాల సాగు ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే రైతులు విస్తారంగా వరి నారు మళ్లు పోయడంతోపాటు 'వెద పద్ధతి'లో కూడా వరి సాగు జరుగుతోంది. జిల్లాలో 48,600 హెక్టార్లలో వరి సాగు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 12,600 హెక్టార్లలో సాగువుతోంది. అలాగే పత్తి 39,300 హెక్టార్లకుగాను 28,200 హెక్టార్లు, మొక్క జొన్న 39 వేల హెక్టార్లకుగాను 3,400 హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. అలాగే మిర్చి పంట 25 వేలు హెక్టార్లు, పప్పుధాన్యాలు మరో నాలుగు వేల హెక్టార్లలో సాగు చేయాల్సి ఉంది. వీటికి సంబంధించిన విత్తన సరఫరా కూడా సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉంచాము. ఇతర అంతర్‌పంటల సాగు కూడా జరుగుతోంది.

ప్రశ్న : ఎరువుల లభ్యత ఎలా ఉంది?

సొసైటీలు, ప్రైవేటు దుకాణాల ద్వారా వీటిని రైతులకు అందిస్తున్నాము. డిఎపి ఎరువుల డిమాండ్ 7,669 టన్నులు కాగా, ప్రారంభ దశ అయిన ప్రస్తుత పరిస్థితిలో 3,500 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. అలాగే యూరియా 26,067 టన్నులకుగాను 13,056 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 32,306 టన్నులకుగాను 21,022 టన్నులు, ఎస్ఎస్‌పి సూపర్ పాస్పెట్ 6,818 టన్నులకుగాను నాలుగు వేల టన్నులు, పొటాష్ (ఎంఒపి) 2 వేల టన్నులకుగాను 1953 టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న : ఎంత విస్తీర్ణంలో నారుమళ్లు పోశారు?

సహజంగా ఎకరానికి ఐదు సెంట్లలో పోసిన నారు సరిపోతుంది. ఈ లెక్కన ప్రస్తుతం 1500 హెక్టార్లలో వరి నారు మళ్లు పోశారు. మరో 7050 హెక్టార్లలో వెద పద్ధతిలో (విత్తనాలు వెదజల్లడం) రైతులు నాట్లు వేశారు.

ప్రశ్న : పురుగు మందుల వాడకంపై రైతుల్లో ఎలా అవగాహన కల్పిస్తున్నారు ?

మారిన వ్యవసాయ పద్ధతులు, వాతావరణ పరిస్థితులు, పెరిగిన వ్యవసాయ ఖర్చులు, భూసారం పరిరక్షణ నేపథ్యంలో రైతులు రసాయన రహిత మందులనే వాడాలి. ఆర్గానిక్ ఫామింగ్ చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు (మిగతా 2లో)

10న సైబర్ కమాండోలు, సోల్జర్లతో వాక్తాన్

- ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు
- సైబర్ క్రైమ్ నివారణకు బహత్తర ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ : సైబర్ నేరాల నివారణపై అవగాహనకు ఈనెల 10న రాష్ట్ర హోంమంత్రి వి.అనిత, డిజిపి సి.హెచ్.ద్వారకా తిరుమల రావు నేతృత్వంలో నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజిసర్కిల్ వరకు సైబర్ కమాండోలు, సైబర్ సోల్జర్లతో భారీఎత్తున వాక్తాన్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు తెలిపారు. అనంతరం బెంజిసర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ల ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బందిని, మహిళా పోలీసులను సైబర్ కమాండోలుగా ఏర్పాటు చేశారు. ఈ కమాండోలకు వారి విధి విధానాలపై కమాండ్ కంట్రోల్‌లో ఆదివారం సిపి రాజశేఖరబాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. వినూత్న పద్ధతిలో ముందుకు పోవడానికి సైబర్ కమాండోలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే అన్ని కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారిని సైబర్ సోల్జర్లుగా నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రతి సైబర్ కమాండోకు 10-15 మంది వరకు సైబర్ సోల్జర్లను ఇస్తామన్నారు. గంజాయి రవాణా, మహిళలు, చిన్నపిల్లల భద్రత, సైబర్ నేరాల నివారణ ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు, సౌత్ ఎసిపి రత్నరాజు, ఇన్స్పెక్టర్లు ఎ.శివాజీ, పి.శ్రీను, శ్రీనివాసరావు, 200 మంది సైబర్ కమాండోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపి రాజశేఖరబాబు

జర్నలిస్ట్ సుభానీకి ప్రెస్‌కౌన్సిల్ అవార్డు రావడం హర్షణీయం

జర్నలిస్టు సంఘాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

డెక్కన్ క్రానికల్ కార్టూనిస్టు సుభానీకి జర్నలిజంలో జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ఎజె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేన్ (ఎపిబిజెఎ) హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఎన్ఎజె ప్రధాన కార్యదర్శి ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎపిబిజెఎ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ... ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాల్లో భాగంగా 2023 సంవత్సరానికిగాను సుభానీకి ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. వార్తాపత్రికల్లో ప్రచురితమయ్యే కార్టూన్లు, క్యారికేచర్ల విభాగంలో అవార్డు పొందిన ఆయనకు జ్ఞాపిక, మెమెంటోతోపాటు రూ.50 వేల నగదు లభిస్తుందని, ఈనెల 5న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైన్‌పర్సన్ జస్టిస్ రంజన ప్రకాష్ దేశాయ్ సమక్షంలో అవార్డును బహూకరిస్తారని తెలిపారు. 2022 ఫిబ్రవరి 5న డక్కన్ క్రానికల్‌లో ప్రచురితమైన సుభానీ కార్టూన్‌కు అవార్డు దక్కడం పట్ల తెలుగు రాష్ట్రాల హర్షం వ్యక్తమవుతోందని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో మౌలిక వసతులు పెంచాలి

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాలు పెంచాలని, పాలిటెక్నిక్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కళాశాల పూర్వ విద్యార్థి, విద్యార్థి సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.బాబూరావు కోరారు. పాలిటెక్నిక్ కళాశాల అభివద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని, కుల మతాలకు అతీతంగా స్నేహభావం పెంపొందాలని ఆకాంక్షించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా విజయవాడ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. గత అనేక దశాబ్దాలుగా సంస్థలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు తమ అనుభవాలను, అనుబంధాన్ని వ్యక్తపరిచారు. పాలిటెక్నిక్ అభివద్ధికి గతంలో పూర్వ విద్యార్థులు చేసిన కృషిని, దాతత్వాన్ని అభినందించారు. భవిష్యత్తులో ఉమ్మడిగా విద్యాసంస్థ అభివద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ విజయ సారథి, పూర్వ అధ్యాపకులు గోపీచంద్, భానుమూర్తి, పూర్వ విద్యార్థులు రాజారావు, రమేష్,బాబు, శేషయ్య తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పేద, దిగువ మధ్య తరగతి విద్యార్థుల ప్రగతిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థలు ప్రముఖ పాత్ర వహించాయన్నారు. ఎంతోమంది సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిందన్నారు. గత స్మతులను నెమరు వేసుకోవటం వల్ల విలువలు,



కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల పూర్వ విద్యార్థి సిహెచ్.బాబూరావు

స్నేహభావం, అంకితభావం, సేవాభావం పెంపొందుతాయన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారు సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహించటం అన్ని విధాల శ్రేయస్కరమన్నారు. విజయవాడ పాలిటెక్నిక్‌లో నిలిచిపోయిన నిర్మాణాలను ప్రభుత్వం పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ అభివద్ధికి పూర్వ విద్యార్థుల సహాయ, సహకారాలు అందించాలని, పాలిటెక్నిక్ అభివద్ధికి నిధులు, ఇతర సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దష్టికి తేవాలని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిపి ఉమ్మడిగా ఈ కషి కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు.

బిపి, షుగర్లను నిర్లక్ష్యం చేయొద్దు : డాక్టర్ సైరా భాను

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రక్తపోటు, మధుమేహాలను నిర్లక్ష్యం చేస్తే గుండె, మెదడు, రక్తనాళాలు, కిడ్నీలు, కళ్లపై తీవ్ర దుష్ప్రభావం పడుతుందని విజయవాడ సింగ్‌నగర్‌లోని ఫ్యామిలీ హాస్పిటల్ చీఫ్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ సైరా భాను హెచ్చరించారు. విజయవాడ సమీపంలోని జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఆదివారం ఆమె ఉచిత అధునాతన మెగా వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ చాలా మందిలో తమకు బిపి, షుగర్ ఉన్నట్లు కూడా తెలియదన్నారు. పరిస్థితులు విషమించేదాకా మిన్నకుండక తక్షణం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తద్వారా అనర్థాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోనే అయాన్ ఐ హాస్పిటల్ చీఫ్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ బషీర్.. నేత్రాలకు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాటెటిక్ రెటీనోపతిపై రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను రెండు హాస్పిటల్స్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత శర్మ పర్యవేక్షించారు. విజేత స్కూల్ కరస్పాండెంట్ వై.ఆంజనేయరెడ్డి, ఇన్చార్జి హెచ్ఎం వాణి పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

తొలగింపులు...బెదిరింపులు..

అసిస్టెంట్ (ఎఫ్ఎ) జట్టం సురేష్ గోపిని తొలగించి టిడిపి కార్యకర్త బొల్లెద్దు నరేష్‌ను ఆయా పోస్టుల్లో నియమించారు. ఇందుగుపల్లిలోని ఎంపిపి పాఠశాల మధ్యాహ్న భోజనం నిర్వాహకురాలు అనుసూర్యను తొలగించి అదే గ్రామానికి చెందిన మాల నాగలక్ష్మిని భోజనం వండించడానికి పెట్టారు. తాను ఏ తప్పు చేయలేదని, తనను అక్రమంగా తొలగించడం సరైనది కాదంటూ నాగలక్ష్మితో కలిసి అనుసూర్య సైతం పాఠశాలలో వంట చేస్తోంది. ఈ పాఠశాలలో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న మొల విజయమ్మను తొలగించి అల్లిక రామకోటమ్మను నియమించారు. భీమవరం ఎంపిపి జడ్పీ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు పాపారావును తొలగించి ఇక్కడ టిడిపి కార్యకర్తల ముత్తయ్యను, ఎంపిపి పాఠశాలలో కాటయ్యను నియమించారు. మంగొల్లులో ఎఫ్ఎగా పనిచేస్తున్న అన్నేపాక వీరబాబును తొలగించి అన్నేపాక ప్రకాష్‌ను, పాలంపల్లిలో ఎఫ్ఏగా పనిచేస్తున్న మెషక్‌ను, దేశ్‌పాలెం గ్రామ ఎఫ్ఎ కొత్తపల్లి నాగరాజును తొలగించారు. రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ మురికిపూడి భాగ్యమ్మని కూడా తొలగించాలని వెలుగు కార్యాలయం చుట్టూ కూటమి నేతలు కొందరు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను, కిలేశ్వరపురంలో మిడ్ డే మీల్ వర్కర్‌ను, జూపూడిలో వివోఏని తొలగించారు. వంట ఏజెన్సీల నిర్వాహకులు మైలవరానికి చెందిన శేషమ్మ, వరలక్ష్మి, గణపరానికి చెందిన వెంకమ్మ, రత్న కుమారులను తప్పుకోవాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. పెనుగంచిప్రోలు మండలం కోళ్లి కూళ్ళ, మచ్చింతాల గ్రామాల్లో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులు మాతాంగి మరియమ్మ, వెంకట్రావమ్మ, కాసరవెల్లి ఏడు కొండలు, సరోజినీలను తొలగించారు. వారి స్థానంలో వారికి టిడిపికి అనుకూలమైన వారిని నియమించుకున్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ చట్టం ఎప్ఎగా పని చేస్తున్న గుంజి లక్ష్మణరావును తొలగించారు. అనిగండ్లపాడు గ్రామంలో కూడా వివిధ స్కీంల్లో పనిచేస్తున్న వారిని తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో డ్వాక్రా యానిమేటర్లను, అంగన్వాడీ ఆయాలను, పలు విభాగాల్లో పనిచేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగడానికి వీలులేదని కొంత మంది అధికార పార్టీ నాయకులు నియోజకవర్గ శాసనసభ్యులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. రెడ్డిగూడెం మండలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఖాళీగా ఉన్న మూడు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి. వీరికి తోడు మరో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి తమ వారిని నియమించుకోవడానికి కూటమి పార్టీల నేతలు ప్రయత్నిస్తున్నారు. నాగులూరు హైస్కూల్, నాగులూరు విబిసి కాలనీ ఎంపీపీ స్కూలు, కుదప హైస్కూల్, ముచ్చినపల్లి యంపియుపి స్కూల్‌లో వంట ఏజెన్సీలను తొలగించి అధికార పార్టీ వారిని వంట ఏజెన్సీలుగా తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. పాఠశాలల్లో పనిచేసే ఆరుగురు ఆయాలను తొలగించారు.

కృష్ణాజిల్లాలోనూ తొలగింపులు

కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం 2016 నుంచి చినయాదరల పాఠశాల శానిటైజర్‌గా పనిచేస్తున్న మహిళను ఈనెల ఎనిమిదో తేదీలోపు తొలగించాలని ప్రధానోపాధ్యాయునిపై జనసేన గ్రామ సర్పంచ్ ఒత్తిడి తీసుకు వస్తున్నారు. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆమోదాన్ని తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. చిరువెళ్లపాలెంలో మధ్యాహ్న భోజన నిర్వహకురాలిని తొలగించాలని టిడిపి నాయకులు విద్యార్థుల నుంచి సంతకాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. విడిపురం గరువులో పాఠశాల శానిటైజర్‌ను తొలగించాలని టిడిపి స్థానిక నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. బందరు మండలంలో స్కీం వర్కర్ల తొలగింపులను నిలిపివేయాలని సిఐటియు నేతలు మంత్రి కొల్లు రవీంద్రను కలిసి వినతిపత్రం అందించారు. తోట్లవల్లూరు మండలంలో ఎనిమిది మంది వివోఏలను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎనిమిది మందికి ఎపిఎం నోటీసులు ఇవ్వడానికి ప్రయత్నించగా వాటిని తీసుకునేందుకు వివోఏలు తిరస్కరించారు. తిరిగి సోమవారం వీరికి నోటీసులు ఇస్తామని ఎపిఎం చెబుతున్నట్లు తెలుస్తోంది. పాముల్లంకలో అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వివోఎలంతా విధులు మానివేయాలని, కొత్తవారిని నియమించుకుంటామని అధికార పార్టీ గ్రామ నేత ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. గన్నవరం మండలం ముస్తాబాద్‌లో ఎన్నికలకు ముందు తనతోపాటు టిడిపిలో చేరలేదనే కారణంతో సర్పంచ్ గ్రామ పంచాయతీలోని ఇద్దరు మహిళా గ్రీన్ అంబాసిడర్లను తొలగించారు. బంటుమిల్లి మండలం ఆర్తమూరు వివోఏను, పామర్రు మండలంలో నలుగురు వివోఎలను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉంగుటూరు మండలం తేలప్రోలులో వంట ఏజెన్సీ నిర్వాహకులను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు.

వ్యవసాయ పనులు ముమ్మరం

నీమాయిల్/ వేప నూనె లేదా ట్రైకోడర్మవిరిడిని పిచికారీ చేయాలి. పత్తి పంట బోర్డర్ చుట్టూ పప్పుదాన్యాలు, ఇతర కూరగాయలు ఏదైనా మరో పంట వేయాలి.

ప్రశ్న : విత్తన లైసెన్స్ తీసుకోకుండా మిర్చి నర్సరీ వేసిన/ వేస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎన్‌టిఆర్ జిల్లాలో విత్తన లైసెన్స్ తీసుకోకుండా మిర్చి నర్సరీలను ఇబ్బడి ముబ్బడిగా వేస్తున్నారు. ఇటువంటి నర్సరీల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రైతులు కూడా విత్తన శుద్ధి చేసి, లైసెన్స్ కలిగిన డీలర్ల ద్వారానే మిర్చి విత్తనాలు కొనుగోలు చేయాలి.

ప్రశ్న : వ్యవసాయ శాఖలో పేర్లు మార్చిన వివిధ పథకాలు ఏమిటి ?

నూతన ప్రభుత్వం పలు రకాల పథకాల పేర్లు మార్పుచేసింది. వీటిని రైతులు గమనించాలి. రైతు భరోసా పథకాన్ని ఇప్పుడు 'రైతు సేవ'గా మార్పు జరిగింది. అలాగే ఈ-క్రాఫ్‌ను ఇ- పంటగా నమోదు చేసింది. రైతు భరోసా మ్యాగ్‌జైన్‌ను పాడిపంటలు, వైఎస్ఆర్ యాప్‌ను పిఎంఎ యాప్‌గా, వైఎస్ఆర్ భరోసాను 'అన్నదాత సుఖీభవ'గా మార్పులు జరిగాయి.

ప్రశ్న : కౌలు రైతులకు గుర్తింపు కార్డుల మంజూరు లక్ష్యం ఎంత ? కార్డుల మంజూరు ప్రక్రియ ఎంత వరకు వచ్చింది?

జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రుణ సదుపాయం కల్పించే ఉద్దేశంతో కౌలు రైతులకు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నాం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 55,560 కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, 30,005 కార్డులను ఇప్పటికే కౌలు రైతులకు మంజూరు చేశాం.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు: మార్కాపురం

ఎ.ఎస్. 99/2018

సూరె సుబ్బారావు .... అప్పిలెంట్/ప్లైయింటిఫ్

వర్సెస్

సూరె ప్రసాద్ మరియు ఇతరులు

.... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

టు,
గుంటూరి సుభాషిణి, భర్త: క్రిష్ణ సాగర్,
గృహిణి, డోర్ నెం: 41-26-7,
రజక వీధి, క్రిష్ణలంక, హంస బిల్డింగ్ ఎదురుగా
విజయవాడ టౌన్ అండ్ పోస్టు, క్రిష్ణా జిల్లా.

లోగడ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఓ.ఎస్. నెం: 2/2011 డిక్రీ మీద అప్పిలెంట్ అను వాని వల్ల అప్పీలు ఇచ్చుకోబడి ఈ కోర్టులో రిజిష్టరు చేయబడిన దాన్ని, ఈ అప్పీలును విమర్శ చేసే కొరకు 2024వ సంవత్సరం ఆగస్టు నెల 13వ తారీఖు ఈ కోర్టు వారు నిశ్చయించు ఉన్నారని తెలుసు కోవల సినది. నీ పక్షం అయిన నీవు గానీ, నీ ప్లీడరు గానీ ఈ అప్పీలులో నీ నిమిత్తం ప్రవర్తించేటట్లు నీ పరోక్షము నందు విమర్శచేసి తీర్పు ఇవ్వడమవును.

మరిన్నూ సదరు తారీఖుకు ముందే జారీ చేయుటకు పై విలాసము దాఖలు చేయని యెడల నీవు హాజరు లేనట్లుగా ఈ అప్పీలు విచారించబడి తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 13-08-2024 **జిఎల్.కుమార్‌రెడ్డి**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

IN THE COURT OF THIRD ADDL SENIOR CIVIL JUDGE: VIJAYAWADA
E.P.No.17 / 2024
IN O.S.No.212 / 2021

Between:
Novel Pharma distributors a Regd. Firmrep. by its Managing Partner Gudapati Nageswara rao .... Petitioner / D.H.R

And

Firefly LED Products Pvt. Ltd., A Company Rep. by its Managing Director,Unit-6, Sativali Road, Near Gaondevi Mandir, Vasai East, Mumbai, Maharastra - 401208 ... Respondent /J.D.R

In the above mentioned proceedings the Hon'ble Court was pleased to order Notices to the Respondent / J.D.R by way of publication as substitute of service. The above matter is stands posted to 29-08-2024. Hence the Respondent /J.D.R is requested to attend before the above-mentioned Hon'ble Court on 29-08-2024 at 10.30 A.M either in person or through their advocate failing which the matter will be decided exparte.

Ch.Manmadha Rao,
Smt.Ch.Nirmalatha,
Advocates,
Labbipeta,
Vijayawada-10.
Cell Ph: 9885443339

Vijayawada,
03/08/2024.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

HM ఓ.పి.నెం: 105/ 2023

గుండ్లాపల్లి రాధ అలియాస్ పులిచర్ల రాధ .... పిటీషనర్

వర్సెస్

గుండ్లాపల్లి వెంకటేశ్వర రెడ్డి .....రెస్పాండెంట్

టు,(రెస్పాండెంట్)
గుండ్లాపల్లి వెంకటేశ్వర రెడ్డి, తండ్రి శ్రీరామరెడ్డి,
వయసు 38 సం.లు, హిందువు, నివాసం,
డోర్ నెం :76-14-146, ఇంద్ర ప్రియదర్శిని
బజార్ భవానిపురం విజయవాడ (అర్బన్),
ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ : 9000484292.

పై పిటేషన్ లో మీరు రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు పలుమార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ హాజరు నిమిత్తం మీ వాయిదా తేది:21-08-2024 అయిఉన్నది. కావున ఆరోజు ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టులో మీరు గాని, మీ తరుపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం: దరిశి
వాయిదా తేది : 21-08-2024 ఇట్లు

బోడిగారి వెంకటేశ్వర్లు,
అడ్వకేట్, పొదిలి & దరిశి,
ప్రకాశం జిల్లా,
సెల్ : 99854 36688.

అభివృద్ధి, సంక్షేమం మరింత వేగవంతం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తాం అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఆదివారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి శని లేదా ఆదివారాల్లో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు ఇప్పటివరకు నిర్వహించిన 4 ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో 1159 అర్జీలు అందగా, వాటిల్లో 850 పరిష్కరించినట్లు తెలిపారు. ప్రధానంగా రోడ్లు డ్రైన్ ల అభివద్ధి చేయాలని అర్జీలు అందాయని, ఉద్యోగాలు కోసం 159 అర్జీలు అందాయని అన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు త్వరలో మచిలీపట్నంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే త్వరలో స్కిల్ గణన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు, వారి వారి వత్తి నైపుణ్యాల సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. మచిలీపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా బందరు పోర్టు



ప్రజల సమస్యలు వింటున్న మంత్రి రవీంద్ర

పనులు మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 25న కొరియన్ బందం మచిలీపట్నం సందర్శించన్నున్నదని, ఈ బందం బీచ్ అభివద్ధికి, విద్యాపరమైన అంశాల్లో పరిశీలన జరుపుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కూడా అనేక చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభించి నిరుద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.బందరు భవిష్యత్తుకు త్వరలో మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందనన్నారు. రెండో దఫా పింఛన్లు పంపిణీ సంబంధించి, రాష్ట్రంలో 55 లక్షల మందికి మొదటి రోజునే 99 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. పంచాయతీ రాజ్ సంబంధించి చేపట్టనున్న ప్రాజెక్టుల వివరాలు మంత్రి తెలియజేస్తూ గిలకలదిండి, బందరు కోట, పోలాటి తిప్ప, గరాల దిబ్బ రహదారులు, రెండు వంతెనల నిర్మాణం దాదాపు 8 కోట్లతో చేపట్టనున్నట్లు, తాళ్లపాలెం లో మోడీ గ్రామంలో 20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు, దీనికి టెండర్లు కూడా పిలిచామన్నారు మచిలీపట్నం మున్సిపాలిటీ ప్రాంతంలో 1.60 కోట్లతో డ్రైన్లలో పూడిక తీత పనులు ఇప్పటికే చేపట్టామన్నారు. అమత్ రెండో దశ కింద 55 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు జలజీవన్ మిషన్ కింద రూరల్ లో ఇంటింటికి కుళాయిలు అందించడమే కాకుండా, తరకటూరు ఎస్-ఎస్ ట్యాంక్ పై భారం తగ్గించేందుకు చిన్నాపురం గుండుపాలెం ప్రాంతంలో రు.105 కోట్లతో 70 ఎకరాల్లో 5 ఎంఎల్‌డి వాటర్ శుద్ధి ప్లాంటు, చెరువు ఏర్పాటు పనులు రెండేళ్లలో పూర్తయ్యేలా చేపడతామన్నారు. ఇరిగేషన్ సంబంధించి డ్రైనేజీలలో 18 కోట్లతో తూడు తొలగింపు పనులు ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి హామీ కింద 160 కోట్లతో తక్షణమే నిర్మించాల్సిన రోడ్లు, గుంతలు పూడ్చి పనులు, రోడ్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు.



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ఎస్ఐ సందీప్

ప్రజాశక్తి-కంకిపాడు

కంకిపాడు మండలంలో వివిధ ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న 15 మందిని ఆదివారం అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వాళ్లపై కేసు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే వాళ్లపై కేసులను నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సందీప్ తెలిపారు. అలాగే పొద్దుటూరు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న యార్లగడ్డ నాగేశ్వరరావు వద్ద నుండి ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

150 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కంకిపాడు

తెన్నేరులో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని టీడీపీ సీనియర్ నేత అన్నే ధనయ్య ప్రారంభించారు. మిక్కిలినేని సాయి, సత్యనారాయణ, సత్తుకిషోర్, దేవినేని చంద్రశేఖర్ సహకారంతో ఉయ్యూరు రోటరి క్లబ్ వైద్యసిబ్బందితో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కుటుంబరావు, జుజ్జువరపు రవీంద్ర, కొల్లూరి సుమిత్ర, కొడాలి యలమంద పాల్గొన్నారు.



డొంకరోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని కొత్త మాజేరు గ్రామ రైతులు డొంక రోడ్డు అభివద్ధి చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు . మాజేరు ప్రధాన రహదారి నుండి పొలాలకు వెళ్లే డొంక రోడ్డు గోతులు పడి సైకిల్ కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎడ్ల బండ్లు సైతం ఆ రోడ్డు వెంట వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతుల ఆరో పిస్తున్నారు. నాటుల సీజన్ కావున దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్ల వెంట తిరగడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ఎడ్ల బండ్లు సైతం వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ కాలనీ నుండి గుండేరు వరకు వెళ్లే ఈ రహదారి రైతులకు అత్యవసరమైన మార్గం. వ్యవసాయ పంటలకు అవసరమైన అవసరమైన ఎరువులు తీసుకువెళ్లాలన్నా, పశువులమేతను బయటకు తేవాలన్న, పొలంలో పండిన ధాన్యాన్ని ఇంటికి చేర్చాలన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావున రోడ్డులో గోతులు ఏర్పడి బురద కయ్యగా తయారు కావడంతో ఆ రోడ్డులో ప్రయాణం నరకయాతన అనుభవించాల్సి వస్తుందని విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు వెంట ఎడ్ల బండలు సైతం వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల నుండి భూ శిస్తు వసూళ్లు, ధాన్యంపై చెస్ వసూలు చేసే అధికారులకు రైతు సమస్యలు పట్టవాని ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ యార్డు నిధులతో డొంక రోడ్డు అభివద్ధి చేయాలని ప్రజాప్రతినిధులను రైతుల కోరుతున్నారు. రైతు సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులకు అత్యవసరమైన రోడ్డును అభివృద్ధి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం: కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఆదివారం పొట్లూరి విజయలక్ష్మి, బసవరావు అధ్వర్యంలో బాబు జగజీవన్ రావు నగర్ కమ్యూనిటీ హాల్ నందు అమరావతి కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బసవరావు ప్రారంభించి మాట్లాడుతూ.. పేదలకు వైద్య సేవలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వైద్యులు ముందుకొస్తేనే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు ఉచితంగా అందుతాయన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగామనేది ముఖ్యం కాదని, ఎంతమందికి సహాయం చేశామనేది ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరంకంటికి సంబంధించిన వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు చేశారు. 200 మంది సేవలు పొందారు. తక్కువ ధరలకు కళ్లజోళ్లు ఇస్తామని, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితముగా ఆపరేషన్‌లు చేస్తామని డాక్టర్ వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి సోమయ్య, కొడాలి రాజేష్, డాక్టర్ శైలజ పాల్గొన్నారు.



ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి-మోపిదేవి: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోడలు సాయి సుప్రియ అన్నారు. మెరకనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి బ్రాంచ్, మెరకనపల్లి స్వచ్ఛ కార్యకర్తల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన హెచ్‌సిజి కేన్సర్ హాస్పిటల్, సెంటిని హాస్పిటల్ సహకారంతో గుండె, నేత్ర వైద్య పరీక్షలు, బిపి, షుగర్, క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు చేయడంతో పాటు అవగాహన సదస్సును నిర్వహించారు. హెచ్‌సిజి కేన్సర్ హాస్పిటల్ డాక్టర్ గోపీచంద్, సెంటిని హాస్పిటల్ డాక్టర్ కాగిత కృష్ణచంద్, భానుచంద్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బాలాజీ, కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, సర్పంచ్ యర్రంశెట్టి ధన రాజ్యలక్ష్మి, మోపిదేవి ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామ కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొల్లి మురళి, రెడ్ క్రాస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.





లయన్స్ క్లబ్‌కు అవార్డులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు 2023- 24 సంవత్సరంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు పలు ఉత్తమ అవార్డులు దక్కాయి. మహాదేవ బెస్ట్ అప్రిసియేషన్ క్లబ్ ప్రెసిడెంట్‌గా బొర్రా నాగేశ్వరరావు, సెక్రటరీ చలసాని శ్రీధర్, ట్రెజరర్ మేరుగు పెరుమాళ్లు, బెస్ట్ అవుట్స్టాండింగ్ పర్మినెంట్ ప్రాజెక్ట్ అవార్డు, పలు సర్వీస్ అవార్డులు, బెస్ట్ అవుట్స్టాండింగ్ రీజన్ చైర్పర్సన్ పిఎన్ విజయ్‌బాబు అవార్డులు అందుకున్నారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన మహాదేవ్ అవార్డు ఫంక్షన్ లో ఇమీడియట్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జిఎం శంకర్ గుప్తా అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వైపిసి ప్రసాద్‌ను సన్మానించారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పలు ప్రాంతాలు, వివిధ స్థాయిల్లో స్థిరపడిన 1991-1992 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు కలసి తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకుని అప్పటి స్మృతులు గుర్తు తెచ్చుకుని ఉల్లాసంగా గడిపారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని, ఆనందం సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్కె సలీమ్, ముప్పా శివరామకృష్ణ, రామకృష్ణ, అనీస్, రాజులపాటి వేణుగోపాల్, అంకినీడు ప్రసాద్, సు నీల్ తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరీ దేవిగా గంగానమ్మ

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామంలోని శ్రీ గంగానమ్మ అమ్మవారు ఆదివారం శాకాంబరీ దేవి అలంకరణలో యాత్రికులకు దర్శనమిచ్చారు. గ్రామస్తుల ఆర్థిక సౌజన్యంతో అమ్మవారితో పాటు ఆలయం మొత్తం వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరు శ్రీనివాస శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు ప్రధాన సెంటర్లో మండలి వెంకటకృష్ణారావు 99వ జయంతిని ఆదివారం నిర్వహించారు. వెంకటకృష్ణారావు విగ్రహానికి భారీ గజమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోడూరులో ఉన్న నిరాశ్రయులకు నూతన వస్త్రాలు అందించారు. ప్రధాన సెంటర్లో వాహనదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, నాగం రఘు, కడవకొల్లు శ్రీనివాసరావు, ముద్దినేని చంద్రబాబు, టిడిపి నాయకులు బండే శ్రీనివాసరావు, పూతబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం నిర్వహించారు. ఈ తరగతుల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ బోధించారు. తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో 100 మంది సిపిఎం సభ్యులకు రాజకీయ, వైజ్ఞానిక తరగతులు నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సమాజ పరిణామంలో వస్తున్న మార్పులను వివరించారు.

చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : మంగళగిరి ఎపిఎస్‌పి 6వ బెటాలియన్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుమార్తె (3) అరుదైన వ్యాధితో బాధపడుతోంది. సహాయం కోసం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీంతో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని పాప హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అందజేశారు.


షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి వైద్యుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి శ్రీధర్

షేక్ రాజా ప్రభుత్వాసుపత్రి పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
ఎంఎల్‌ఎ సుజనా చౌదరి ఆదేశాల మేరకు కొత్తపేటలోని షేక్ రాజా సాహెబ్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మోడ్రన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిని ఆదివారం సందర్శించి, డాక్టర్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ఎమ్మెల్యే సుజనా చౌదరి రాజా సాహెబ్ ఆసుపత్రిని సందర్శించి అభివృద్ధి గురించి ఆరా తీశారని, అందుకు అవసరమైన నిధులను సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, రోగులకు అందించాల్సిన సేవలు, మౌలిక వసతుల గురించి అంచనా వేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సుజనా పశ్చిమంలోని ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు.

పొన్నవరంలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని పొన్నవరం గ్రామంలో సంబంధిత అధికారులు దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. గ్రామంలో రోడ్డుకిరువైపులా బ్లీచింగ్ చల్లి, తాగునీరు ట్యాంకర్లు శుభ్రం చేసి ప్రజలు తాగునీరుకి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షోడగిరి రాజశ్రీ సతీష్ కుమార్, కార్యదర్శి వీరభద్రరావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'న్యూ జనరేషన్' ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం


న్యూ జనరేషన్ యూనిటీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు తల్లిదండ్రులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో స్నేహితుల దినోత్సవం విద్యార్థులు వారి తల్లిదండ్రుల నడుమ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్యాలయంలో పేద విద్యార్థులు ఉచిత విద్య అభ్యాసం చేస్తుండగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని గురువైన, స్నేహితుడైన మొట్టమొదటి అర్హత అమ్మకేనని అటువంటి అమ్మని నాన్నని గౌరవించుకోవటం వారికి ప్రాధాన్యత కల్పించి స్నేహభావంగా ప్రేమతో వారిని గౌరవిస్తూ తల్లిదండ్రులపై ఎప్పటికీ మన బాధ్యతలు మరవకూడదని విద్యార్థులకు తెలిపారు. వారి తల్లిదండ్రులు ఆహ్వానించి మొదటగా వారికి స్నేహపు రక్షాబంధన్ కట్టి వారి ఆశీర్వచనాలని పొందేలా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ ఏర్పాటుచేశారు. విద్యార్థుల తల్లితండ్రులు ఎంతగానో సంతోషిస్తూ ఇటువంటి కార్యక్రమం విద్యార్థులకు ఎంతో వెలకట్టలేనిదని ఇటువంటి సంస్థలో వాళ్ళు విద్యాభ్యాసం చాలా సంతోషంగా ఉందని సంస్థ నిర్వాహకుడిని వారికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కూడా పేరు పేరునా ప్రశంసలు అందజేశారు.

మండలి వెంకట కృష్ణారావు 99వ జయంతి


పండ్లు పంపిణీ చేస్తున్న నరసింహారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు 99వ జయంతి వేడుకలు మండలి వెంకట కృష్ణారావు సామాజిక వికాస కేంద్రం, నేషనల్ ఫ్రూట్ హాకర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, వికాస కేంద్రం అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొని మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి మాట్లాడుతూ ప్రముఖ గాంధేయ వాది, ప్రపంచ తెలుగు మహాసభల ఆరాధ్యుడు, దివిసీమ గాంధీగా కొనియాడబడిన మండలి వెంకటకృష్ణారావు ఆదర్శనీయుడన్నారు. ఈ సందర్భంగా పేదలకు, మార్కెట్లోని ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కండెల వరప్రసాద్, వికాస కేంద్రం సభ్యులు పారా రాజు, గాలి గురవయ్య, కలుకూరి రాజు, కిరికిటి కొండ, తడికమల్ల వెంకటేశ్వరరావు, పైడిపల్లి బాబు, రమణ, లైట్లు జానీ, షేక్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు..

శ్రావణ మాసం సందర్భంగా

23న ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో దేవస్థాన వైదిక కమిటీ సూచనల మేరకు శ్రీ క్రోధినామ సంవత్సరంలో దేవస్థానంలో ఈ నెల 5వ తేదీ నుండి సెప్టెంబర్ 2వ తేదీ వరకూ శ్రావణ మాసం పురస్కరించుకుని ప్రతి నిత్యం లక్ష కుంకుమార్చన కార్యక్రమం, 23న ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్.రామారావు ఆదివారం తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా ఈనెల 16న శ్రావణమాస 'వరలక్ష్మీ వ్రతం' పర్వదినం సందర్భంగా శ్రీ అమ్మవారు శ్రీ వరలక్ష్మీ దేవి అలంకారంలో యాత్రికులకు దర్శనమిస్తారని చెప్పారు. 18 నుండి 20 వరకూ నిర్వహించు పవిత్రోత్సవాలు, 23వ తేదీ (మూడో శుక్రవారం) రోజున ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రావణ మాసం పురస్కరించుకుని 5వ తేదీ నుండి వచ్చే నెల 2 వరకు ప్రతి నిత్యం లక్ష కుంకుమార్చన సేవలు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకూ ప్రత్యేక కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు. 23వ తేదీ శుక్రవారం వైదిక కమిటీ వారి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ఆర్జిత సేవా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, దేవస్థానం మహిళా సిబ్బంది ఉదయం 10 నుండి 11.30 వరకు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు 500 మంది చేసుకునేవిధంగా సౌకర్యం కల్పిస్తామన్నారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు మహామండపం 6వ అంతస్తులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రెల్లిలకు 3శాతం జనరల్ రిజర్వేషన్లు కల్పించాలి


మాట్లాడుతున్న రెల్లి నాయకులు బండి ఆదిసురేంద్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
తాజాగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రెల్లి, రెల్లి ఉప కులాల వారికి మూడు శాతం జనరల్ రిజర్వేషన్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రెల్లి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు బండి ఆది సురేంద్ర విజ్ఞప్తి చేశారు. ఆదివారం చిట్టినగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాల్లో రెల్లి జాతి అత్యంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 1999 నుంచి 2004 వరకు ఉన్న ఎస్సీ వర్గీకరణలో దళితుల్లో అట్టడుగున ఉన్న రెల్లి జాతికి సంబంధించిన 12 ఉపకులాల వారికి ఏ గ్రూపును కేటాయించి ఒక శాతం రిజర్వేషన్లను కల్పించారని, అది కూడా మహిళలకు మాత్రమే కేటాయించినందువల్ల వారు లేనందున అది బి గ్రూప్‌కు చెందేలా రోస్టర్ విధానంలో వర్గీకరణ చేసినట్లు తెలిపారు. దీనివల్ల రెల్లి కులస్తులు ఎంతో భవిష్యత్తును నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది రెల్లి కులస్తులు ఉన్నారని, వారికి మూడు శాతం రిజర్వేషన్ ఇస్తేనే రెల్లి జాతి మిగతా ఎస్సీ కులాలతో పాటు అభివృద్ధి చెందగలదని ఆయన వివరించారు. రెల్లి ఇంటిలెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకులు మీసాల ఏడుకొండలు మాట్లాడుతూ దళితుల్లో దళితులుగా రెల్లి జాతి కులాల వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రెల్లి కులానికి ఉప కులాలకు మూడు శాతం జనరల్ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తదితరులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోరం నాయకులు బొర్రా శ్రీను మాట్లాడుతూ రెల్లి జాతిలో చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక పలు ఇబ్బందులు పాలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి ఇంటిలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ నిమ్మకాయల రమణమూర్తి, నాయకులు వడ్డాది శ్రీనివాసరావు, దనాల శ్రీనివాసరావు, ముత్యాల మారుతి, పాలెపు శివ, ధనాల రాఘవేంద్ర, చెన్నా జయరాం, యర్రం శెట్టి శివ గణేష్ ,దళాయి రాజేష్, బంగారు నాగబాబు పాల్గొన్నారు.



43వ డివిజన్‌లో జనసేన సభ్యత్వాలు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని 43వ డివిజన్‌లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆవుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ క్రియాశీల సభ్యతల నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆవుల ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వ తీసుకోవటం వల్ల సంబంధిత వ్యక్తికి అనుకోని పరిస్థితుల్లో ఏమైనా జరిగితే రూ. 5 లక్షల సంబంధిత కుటుంబానికి పార్టీ అందజేస్తుందన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ అనూహ్యంగానే సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.


క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న తాతయ్య

గాయపడిన నాగయ్యకు శ్రీరాం తాతయ్య పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని రావిరాల గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఇనపనూర్తి నాగయ్య ఈ మధ్యకాలంలో కరెంటు పోల్‌పై నుండి జారిపడి ఎడమ చేయి ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆదివారం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి నాగయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

పిటిఎల్ఎఫ్ నూతన కమిటీ

జగ్గయ్యపేట : విజయవాడ కానూరు సన్‌రైజ్ అకాడమీ కార్యాలయంలో ఆదివారం ప్రైవేట్ ఉపాధ్యాయుల అధ్యాపకుల సమైక్య సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేషనల్ లీడర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే బాబ్జి(కఫీ), రాష్ట్ర కార్యదర్శి టి వీరయ్య, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లో జిఒ నెంబర్ 1 ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అధ్యాపకులకు ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపు లేదని వారు తెలిపారు. ఆర్థిక, సాంఘిక, సామాజిక, ఉద్యోగ భద్రతకు ఐక్యతగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిటిఎల్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా కరిసే మధు, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, వెంకట్, అరుణాచలం, జనరల్ సెక్రెటరీ వైవిఎస్ ప్రసాద్, సెక్రటరీ కె.లక్ష్మి, జి.శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ సునీత, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులు వీరాంజనేయులను నూతన కమిటీని ఎన్నుకున్నారు.

విజృంభిస్తున్న దోమలు... వణికిస్తున్న జ్వరాలు

ప్రజాశక్తి-గన్నవరం

పల్లెల్లో దోమలు విజృంభించడంతో జనాలు రోగాలతో అల్లాడుతున్నారు. వానలతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. చెత్త కుళ్లిపోయి దుర్వాసన కొడుతోంది. మురుగు వల్ల అదే సమస్య వస్తుంది. దీంతో దోమలు పెరిగి జనాలపై దాడులు చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గన్నవరం పట్టణంలో కనీసం పొంగింగ్ చేయడం లేదంటున్నారు. పట్టంలోని చెంచులకాలనీ, గౌడపేట, ముస్లింపేట, దళితవాడ తో పాటు శ్రీనగర్ కాలనీలో మురుగు నిలిచిపోతుం ది. దోమలకు నిలయంగా మారాయని నివాశితులు తెలిపారు. విష జ్వరాలు అధికంగా రావడంతో ఆసుపత్రుల్లో రోగులు పెరుగుతున్నారు. మలేరియా, డెంగ్యూ వస్తుందని జనాలు భయపడుతున్నారు. కేస రపల్లిలో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. వాటిని క్లీన్ చేసే నాధుడు లేరు. అజ్జంపూడి, తెంపల్లి, బిబి గూడెం, చిన ఆవుటపల్లి, ముస్తా బాద, సూరంపల్లి గ్రామాల్లో డ్రెయిన్లు పారడం



లేదు. మురుగుతోదో మలు ఉత్పత్తి పెరిగి విజంభిస్తున్నాయని జనాలు తెలిపారు. ఇప్పటికే జ్వరాలతో బాధలు పడుతున్నామ నిచెప్పారు. ముస్తాబాద్, గన్నవరం ఆసుపత్రుల్లో జ్వరాల రోగల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ లాంటి ది వస్తే చికిత్సలు చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. విజయవాడ లాంటి ఆసుపత్రికి రోగులను తరలించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీలో చెత్త, మురుగు శుభ్రం చేసే పరిస్థితి కనిపించడం లేదు. నిధుల్లేక పోవడమే కారణమని అంటున్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం బిల్లులు మం జూరు నిలిపేయడంతో నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం బిల్లులు మం జూరు నిలిపేయడంతో నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీల్లో ఇదే ప రిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవడానికి అధికారులు ముందుకు రావడం లేదు. మురుగు గోతుల్లో బ్లీచింగ్, కిరోసిన్ చల్లిస్తే దోమలు ఉత్పత్తి ఉండదని అంటున్నారు. గన్నవరంలో వార్డుల ో రెండు రోజుల కోసారి కూడా చెత్తను తీసుకెళ్లడం లేదని తెలిపారు. ఎక్కడ చెత్త అక్కడే ఉంటుందని, ఈపరిస్థితుల్లో జనాలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధిక రులు రంగంలోకి దిగి పారిశుద్ధ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని, దోమల నియంత్రణకు యుద్ధం ప్రకటించాలని కోరుతున్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'మీ కోసం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.


ఫ్లెక్సీ వివాదానికి తెర

ప్రజాశక్తి-పెడన

స్థానిక బస్టాండ్ సెంటర్లో శనివారం రాత్రి ఏర్పాటుచేసిన జోగి రమేష్ ఫ్లెక్సీ ఆదివారం సాయంత్రం పోలీసులు తొలగించారు. గత మూడు నెలల క్రితం కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇదే ప్రదేశంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే కూటమి ఫ్లెక్సీలు తొలగించి అదే ప్రదేశంలో వైఎస్ఆర్సిపి చెందిన కొందరు కార్యకర్తలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ విషయంపై కూటమి నాయకులు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం ఎస్సై సూర్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు తొలగించారు.

శైలజకు జంధ్యాల పురస్కారం

ప్రజాశక్తి-గుడివాడ : జంధ్యాల పాపయ్య శాస్త్రి సాహిత్యం ఆబాలగోపాలానికి అర్ధమయ్యే విధంగా సరళంగా ఉంటుందని డా॥ కొడాలి సోమసుందరరావు పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమసుందరరావు మాట్లాడుతూ తెలుగువారి ప్రతి ఇంట జంధ్యాల రచించిన ఘంటసాల ఆలపించిన పుష్పవిలాపం ఈనాటికీ సుమధురంగా వినబడుతుందన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు పి.వెంకటశైలజకు జంధ్యాల పాపయ్య శాస్త్రి స్ఫూర్తి పురస్కారం 2024ను అందజేశారు. కార్యక్రమంలో నందివాడ మండల విద్యాశాఖాధికారి గూడపాటి డేవిడ్‌రాజు, మాజీ డైట్ కళాశాల ప్రిన్సిపల్ ఎమ్.వి.జి ఆంజనేయులు, మానవతా జిల్లా



అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, త్రిభాషా కవి హెచ్.ఆర్ చంద్రం, మోకా మాధవరావు, నూలు సాంబశివరావు, దుగ్గిరాల ఆనందమోహనబోస్, ఆర్‌విఎల్ నరసింహారావు, వసుధ బసవేశ్వరరావు, గొల్లేరు శ్రీనివాసరావు, మట్టా రాజా, డా.పుల్లేటికుర్తి శ్రీనుబాబు, మానవత సంస్థ కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, చోడవరపు రూప తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి 'విక్కుర్తి' సేవలు అభినందనీయం



ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్రీడా రంగానికి కూడా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. అవనిగడ్డ క్రీడా మైదానానికి గేటు లేకపోవడాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన భారీ వాహనాల రాకపోకలను అదుపు చేసేలా దాదాపు రూ.లక్ష రూపాయలకు పైగా వెచ్చించి గేటును ఏర్పాటు చేయగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వాకర్స్ అసోసియేషన్ పెద్దలు ఆదివారం సాయంత్రం గేటును ప్రారంభించి శ్రీనివాసు, ఆయన సోదరుడు రాంబాబులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల కోసూరు పూర్ణచంద్రరావు, గరికపాటి మారుతి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు మత్తి హరగోపాల్, అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, బడే వెంకటేశ్వరరావు, సనక శ్రీకాంత్, బిపిఎల్ ప్రసాద్, పట్టణ ప్రముఖులు పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పున్నయ్య చౌదరి, వర్రే బసవరావు తదితరులు పాల్గొన్నారు.





రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అవనిగడ్డ: మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు 99వ జయంతి సందర్భంగా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. మండలి ఫౌండేషన్, గ్రామీణ యువజన వికాస సమితి, లైన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు, దివిసీమ రోటరీ క్లబ్ ఆఫ్ అవనిగడ్డ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఏపీ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తులు జస్టిస్ గ్రంధి భవాని ప్రసాద్, జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి, సిలికాన్ ఆంధ్ర అధ్యక్షులు కూచిభట్ల ఆనంద్, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్‌రామ్ ప్రారంభించారు. ముందుగా వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విజయవాడ చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లైన్స్ బ్లడ్ బ్యాంక్ వైద్య బృందం ఈ శిబిరంలో బ్లడ్ యూనిట్స్ సేకరించగా ప్రగతి విద్యాసంస్థలు విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు, యువకులు 123 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబా, రోటరీ క్లబ్ అధ్యక్షులు మట్టి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

గాంధీ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో మండలి వెంకటకృష్ణారావు స్మారక తెలుగు వైభవ పురస్కారాన్ని శాస్త్రవేత్త డాక్టర్ సతీష్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష వైభవం కోసం పాటుపడిన మహనీయులు మండలి వెంకటకృష్ణారావు అన్నారు. మండలి ఫౌండేషన్ ద్వారా ఈ పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ దుర్గాప్రసాదరావు, ఎంపి వల్లభనేని బాలశౌరి, రైతు సంపాదకులు గోలేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ నరమేధం ఆపాలి

ప్రజాశక్తి-గుడివాడ : పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధం ఆపి పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ప్రకటించాలని ఎల్ఐసి యూనియన్ రాష్ట్ర నాయకులు జి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గుడివాడ సీఐటీయూ కార్యాలయంలో పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న కిషోర్ కుమార్ పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధం గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, ఎల్ఐసి యూనియన్ నాయకులు ఓ. ధనుంజయ కుమార్, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పి. రజని, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నందివాడ ఎస్ఐగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుడివాడ : నందివాడలో పనిచేస్తున్న ఎస్ఐ నంబూరు చంటిబాబును బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు ఆదేశాలు జారీ చేశారు. ఈయన స్థానంలో పమిడిముక్కల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసరావును నియమించగా చంటిబాబును గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ చేశారు. అయితే గుడివాడ రూరల్ ఎస్ఐగా పని చేస్తున్న ఎన్ లక్ష్మీ నరసింహమూర్తిని విఆర్‌కు పంపించారు.

230 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిబిఆర్ ఫౌండషన్, ప్రజా వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ నిర్వహణలో పెనుబోతు వెంకటేశ్వరరావు రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించినట్లు మెడికల్ క్యాంప్ కన్వీనర్ పామర్తి నాగయ్య తెలిపారు. రెండు నెలలకో సారి మొదటి ఆదివారం నిర్వహించే ఈ మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, పక్షవాతం, మూర్ఛా వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. రెండు నెలలకు సరిపడా మందులు కేవలం రెండు వందల రూపాయలకే అందించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డిఆర్‌కె ప్రసాద్, పి.సుశష్ చంద్రరెడ్డి, కుప్పా రామశాస్త్రి వైద్య సేవలు అందించారని కన్వీనర్ తెలిపారు.



పిల్లలకు తల్లిపాలే ఆరోగ్యం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండలం వేలేరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో తల్లిపాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవని మంచి పౌష్టికాహారాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కమ్మ, హైమావతి, రత్నకుమారి, స్వప్న పాల్గొన్నారు.



డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉంది. మహేశ్వరపురం గ్రామంలో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. దోమలు రాత్రి సమయాల్లో అధికంగా ఉండటం వల్ల అనారోగ్య పాలు కావాల్సి వస్తుందని చెబుతున్నారు. తక్షణమే పారిశు ధ్య పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



అన్న క్యాంటీన్ పునరుద్ధరణకు చర్యలు



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు అన్న క్యాంటీన్ ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 15న క్యాంటీన్ తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించడంతో నగర పంచాయతీ అధికారులు తగు చర్యలు చేపట్టారు. పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న ఈ క్యాంటీన్ భవనంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరో వార్డులోని అద్దె భవనంలోకి తరలించారు. ప్రభుత్వం ఈ భవనాన్ని క్యాంటీన్ నిమిత్తం సిద్ధం చేసేందుకు రూ.8 లక్షల నిధులు కేటాయించగా, నగర పంచాయతీ సాధన నిధుల నుంచి మరో రూ.5 లక్షల ఖర్చు చేయా లని ఆదేశించింది.

ఏపిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి : సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్రప్రదేశ్‌ను అన్నిరంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నారని నందిగామ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బిజెపి, టిడిపి కూటమికి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చారని గుర్తుచేశారు. పోలవరం పూర్తయితే, 7,20,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని వివరించారు. 960 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కరెంట్ యూనిట్ 10 నుంచి 15 పైసలకే తయారు చేయొచ్చని అన్నారు.




ఎస్‌సి వర్గీకరణపై హర్షం

ప్రజాశక్తి - వత్సవాయి : ఎఅర్‌పిఎస్ రిజర్వేషన్‌పై ఢిల్లీలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మద్దతుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. మండలంలోని కన్నెవీడు గ్రామంలో దళితవాడలో ఈ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. 35 సంవత్సరాలుగా రిజర్వేషన్‌పై మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమల్ల రమేష్, ఉప్పర సక్కు, బాబు, ఉప్పర స్వామి, ముళ్ళపాటి నాగేశ్వరరావు, అరిగెల వెంకటరావు, మాదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు వినతి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జగ్గయ్యపేటలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు, పెనుగంచిప్రోలు సివిల్ కేసుల పరిధిని నందిగామ కోర్టు నుండి జగ్గయ్యపేట కోర్టు పరిధిలోనికి చేర్చాలని కోరుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్‌కి జగ్గయ్యపేట బార్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, బార్ సీనియర్ న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, కరణం నరసింహారావు, జంగా నర్సరాజు ఉన్నారు.


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విఓఎల తొలగింపు అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి - వీరులపాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో 32 మంది విఓఎలను రాజకీయ నాయకుల ఒత్తిడితో వెలుగు ప్రాజెక్ట్ ఎపిఎం అన్యాయంగా తొలగించారని సిఐటియు నాయకులు విమర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన విఓఏ నిర్మలాకుమారిని ఆదివారం పరామర్శించిన సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ మాట్లాడారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన నిర్మలా కుమారి విఓఏగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. తనను ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగించామని ఎపిఎం ఫోన్లో తెలియజేయడంతో విషయం తెలుసుకునేందుకు వీరులపాడు వెలుగు కార్యాలయానికి వెళుతుండగా ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో ఆమె కాలికి తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. తన కుటుంబానికి జీవనాధారమైన ఉద్యోగం నుంచి తొలగించడం వల్ల తనకున్న ఇద్దరు ఆడపిల్లలను చదువులు చదివించుకోవడం కూడా భారంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను సైతం రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో వివిధ పాఠశాల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించటం హేయమైన చర్య అని విమర్శించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్‌ను రాజకీయ కారణాలతో కూటమి నాయకులు కక్షగట్టి వారి చేత బలవంతంగా రాజీనామా చేయించారని విమర్శించారు. తొలగించిన ఉద్యోగులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న (నేడు) రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని తెలిపారు. ఈ ధర్నా విజయవంతం చేయాలని ఆయన కోరారు.


గాయపడిన విఓఎ నిర్మలా కుమారిని పరామర్శిస్తున్న దృశ్యం

చేనేతలకు సామాజిక పెన్షన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - నందిగామ : చేనేత వత్తిదారులకు 45 సంవత్సరాలు దాటిన వారికి సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని పద్మశాలి సేవా సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ రైతుపేట కంచర్ల సుబ్బారావు భవన్ (యుటిఎఫ్ కార్యాలయం)లో నందిగామ నియోజకవర్గ చేనేత పద్మశాలి సేవా సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గంలో గల చందర్లపాడు, నందిగామ, వీరులపాడు, కంచికచర్ల మండలాల్లో వివిధ గ్రామాల్లో నివసిస్తున్న పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేనేత వత్తిదారులు తయారుచేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత వత్తిదారులకు 45 సంవత్సరాలు దాటిన వారికి సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా చళమళ సత్యనారాయణ, అధ్యక్షులుగా తుమ్మ జగన్నాథం, ఉపాధ్యక్షులుగా అప్పన కృష్ణ, ఉపాధ్యక్షురాలిగా పెంటి నాగమణి, కార్యదర్శిగా కవర్తపు కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా గంజి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బిట్ర సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా మసనం అచ్చయ్య, చిన్న కొండలరావు, కల్యాకుంట్ల భద్రం, స్వర్ణం భాను ప్రసాద్, దుడక ధర్మారావు, పులిపాటి నరసింహారావు, గూట్ల వెంకటేశ్వరరావు, కల్యాకుంట్ల పుల్లారావు, ఆనంద విజయబాబు, గూట్ల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎం.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. అనంతరం సభ్యులచే ప్రమాణ స్వీకారం చేశారు.


సమావేశానికి హాజరైన చేనేత వృత్తిదారులు

మంచినీటి పథకాన్ని పరిశీలించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని రావిరాల గ్రామంలో కృష్ణానదిలో బోరు పైపులైను ద్వారా రావిరాల గ్రామానికి మంచినీరు సరఫరా అవుతుంది. అధిక వర్షాల వలన కృష్ణానదిలో వరద ఉధృతి పెరిగినప్పుడు వరద ఉధృతికి మంచినీటి బోరు కొట్టుకుపోయింది. దీనిపై ఆదివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గ్రామ ప్రజలు, అధికారులు నాయకులతో కలిసి బోరు పంపును పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గతంలో కృష్ణానదిలో వేయబడిన బోరు పైపులైను వరదల కారణంగా మరమ్మతులకు గురవుతుండటంతో దీనికి శాశ్వత పరిష్కారం చేసి గ్రామ ప్రజలకు మంచినీటిని అందజేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, బండ్ల జాన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న దోనేపూడి శంకర్

ప్రజాసమస్యలపై పోరాటానికి సిద్ధం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఐ కార్యకర్తలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కోరారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్లో ఆదివారం జరిగిన నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పంచాయతీ ఎన్నికల నాటికి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని, తద్వారా పార్టీకి ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. వెంటనే వార్డు, గ్రామ, మండల, పట్టణ కమిటీలను ఏర్పాటు చేయాలని శంకర్ కోరారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజ కవర్గ కార్యదర్శి నాగుల మీరా, తిరువూరు మండల సిపిఐ కార్యదర్శి నసింహాద్రి వనమాలి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాని, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండల పార్టీ కార్యదర్శులు ఉన్నం సాంబ శివరావు, మర్శకట్ల త్యాగరాజు, డేవిడ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతల విరాళం


ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జగన్నాధపురంలోని పాటిమీద శ్రీదాసాంజనేయ స్వామి ఆలయానికి ఇరువురు దాతలు విరాళం ఇచ్చారు. జక్కేపల్లి జయసింహ ప్రసాద్ రూ.35 వేలు, వడ్రాణపు రమణమూర్తి 25 వేలు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త వెల్లంకి సురేంద్రబాబుకు ఆదివారం అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సంకా రాంబాబు, కొల్లిపర సుబ్బారావు, ఆలయ అర్చకులు మరింగంటి శ్రీనివాసా చార్యులు పాల్గొన్నారు.

నేడు సత్యమ్మ ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నందిగామ
నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 5వ తేదీ సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి సీతారామయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు జరిగే కుండీ కానుకల లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొన్న వచ్చునని ఈవో తెలిపారు.

నేడు ఎల్‌బిఆర్ సిఇ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశించనున్న విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల గౌరవ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో మార్నేపూడి తిరుపతయ్య (85) అనారోగ్యంతో మృతి చెందారు. స్వచ్ఛంద సంస్థ కంపాషన్ కమ్యూనిటీ ఆఫ్ సర్వీసెస్ పెద్దవరం (సి.సి.ఎస్.పి) సంస్థ అధ్యక్షులు ఉలవలపూడి నరేంద్ర సభ్యులు, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అనంతరం మృతుని కుటుంబానికి సంస్థ తరుపు నుండి రూ.4వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని సతీమణి సామ్రాజ్యానికి చెక్ రూపంలో అందజేశారు. సంస్థ సభ్యులు బుజ్జిబాబు, ప్రవీణ్, పెద్దిరాజు, వినోద, రామారావు పిచ్చయ్య, రవీంద్ర, జేమ్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిరాణా వ్యాపారి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు చీరాల సెంటర్లో కిరాణా వ్యాపారి గజ్జల పుల్లయ్య పెద్ద కుమారుడు గజ్జల వెంకటేశ్వ రరావు (64) శనివారం రాత్రి హటాన్మరణం చెందారు. ఆయన కొంత కాలంగా గుండె సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. అయన అకాల మరణం పట్ల ఛాంబర్ ఆఫ్ కామర్స్, కిరాణా మర్చం ట్స్ అసోసియే షన్ సంతాపం తెలిపారు. తిరువూరు పట్టణం లోనే కాకుండా రూరల్, సరిహద్దు ఖమ్మం జిల్లా గ్రామాలకు దశాబ్ద కాలం నుండి గజ్జల పుల్లయ్య కిరాణా కొట్టుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పలువురు అన్నారు.



ఎంఎల్‌ఎల సహకారంతో అభివృద్ధి : బాలశౌరి



మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఎంఎల్‌ఎల సహకారంతో మచిలీపట్నం పార్లమెంట్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి అన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జరుగుతున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మచిలీపట్నంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు కేంద్రం నుండి నిపుణులైన ఇంజనీర్లు డ్రైనేజీ వ్యవస్థపై పర్యవేక్షించారని నివేదిక రాగానే మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పరుస్తామని అన్నారు. మెడికల్ కాలేజీ అభివృద్ధితో పాటు పూర్తిస్థాయిలో వైద్యులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. బందరు పోర్టు అభివృద్ధితో పాటు రైల్వే లింకుల ఏర్పాటు మచిలీపట్నం నుండి విశాఖ, తిరుపతి రైళ్లను ఈ నెల 11వ తేదీ నుండి పునరుద్ధరించామని, యువతకు ఉద్యోగ ఉపాధి కొరకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆయిల్ రిఫనరీ సంస్థల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్స్‌ను అందిపుచ్చుకొని మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

స్వచ్ఛ చల్లపల్లికి సహకరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: స్వచ్ఛమైన చల్లపల్లి సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కోరారు. ఆదివారం చల్లపల్లి జాతీయ రహదారికి ఇరువైపులా స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ టీ.పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల నుండి స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనకు వ్యయ ప్రయాసలు కోర్చి నిరంతర కృషి చేస్తున్న డీఆర్కే దంపతుల సేవలు గ్రామానికి వరంగా నిలుస్తున్నాయన్నారు.



బస్టాండ్‌లో ఆక్రమణలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక బస్టాండ్ ఆక్రమణలకు గురికావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం నూజివీడు, ఏలూరు పలు ప్రాంతాలకు బస్సుల ద్వారా ప్రయాణించేందుకు ప్రయాణికులు గుడ్లవల్లేరు ప్రధాన బస్టాండ్‌కు చేరుకుంటారు. బస్టాండ్ సమీపంలోని వ్యాపారస్తులు మోటార్ బైకులు అడ్డంగా పెట్టడం వల్ల, పలు రాజకీయ కార్యకలాపాలకు బ్యానర్లు, టెంట్లు ఏర్పాటు చేయటం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ఆవులు అక్కడే నివాసం ఉండటంతో బస్టాండ్ ప్రాంగణం తో సహా పేడ వేయడం తో దుర్వాసనతో ప్రయాణికులు బస్టాండ్ వద్ద నిలబడటానికి కూడా అవకాశం లేకుండా పోతుంది. బస్టాండ్ పైభాగంలో జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేశారు అయితే ఆ విగ్రహాలు కనిపించకుండా వివిధ బ్యానర్లు వాటికి అడ్డంగా కట్టి వేయబడ్డాయి. కనీసం బస్ టైమింగ్స్ బోర్డు కూడా అనిపించకుండా ఇతర బ్యానర్లతో మూసివేయడంతో సమయాలు తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



గత ప్రభుత్వ అక్రమాలపై విచారణ : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గత వైసిపి ప్రభుత్వంలో మైనింగ్‌లో రూ.20 వేల కోట్లు, ఎక్సైజ్‌లో రూ.23 వేల కోట్లు దోచుకున్నట్లు ప్రాథమిక అంచనాల ప్రకారం తెలుస్తుందని వారి అవినీతిపై అవసరమైతే సీబీసీఐడీ ద్వారా విచారణ చేయిస్తామని మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ చేసిన తప్పులకు ఎవరైనా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిన మాట వాస్తవం, కారులు తగలబెట్టింది వాస్తవం, అక్కడ ఉన్న టీడీపీ నేతల్ని గాయపర్చినది వాస్తవం, ఈ ఘటన పై విచారణ నిర్వహించి నిందితులపై చట్ట ప్రకారం పోలీస్ వ్యవస్థ చర్యలకు పూనుకుంటే దాని మీద వైసీపీ నేతలు అపోహలు సృష్టించే విధంగా అక్కడ ఏమీ జరగలేదనడం సిగ్గు చేటన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎవ్వరూ కూడా తప్పించుకోలేరన్నారు. నిజాయితీ పాలన అందించేందుకే శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నామని చెప్పారు.



కిరణ్‌పాల్ కుటుంబానికి ఎంపి పరామర్శ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బిఎస్ కిరణ్‌పాల్ కుటుంబ సభ్యులను ఆదివారం వారి స్వగృహంలో పరామర్శించారు. కిరణ్ పాల్ తండ్రి బెరాక ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు సత్యనారాయణ మృతి వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. దైవ సేవకులుగా కిరణ్ పాల్ తండ్రి సత్యనారాయణ రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారన్నారు. ఎంపి వెంట బండి రామకృష్ణ, మాదివాడ రాము, కొట్టే వెంకట్రావు, వంపుగడపల చౌదరి ఉన్నారు.

వేమవరంలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఉమ్మడి జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని యాత్రికులు అధిక సంఖ్యలో ఆదివారం దర్శించుకున్నారు. సుమారు 15 వేల మంది అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరు సురేష్ బాబు ఏర్పాట్లు పరిశీలించారు.

జీతాలందక ఆయాల వెతలు

ప్రజాశక్తి-పెడన: రెక్కాడితే గాని డొక్కాడని జీవితాల్లో పూట గడవడం కష్టం అయిపోతుంది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో తెలీదుగానీ ఆయా పాఠశాల్లోని ఆయాలు అధిక వడ్డీలకు అప్పుడు తెచ్చి ఇల్లు గడుపుకోవాల్సి వస్తుందంటూ బోరును విలపిస్తున్నారు. అసలే అరకొరగా అందించే జీతాలు నెలలు తరబడి బకాయి పడటంతో వారు ఇబ్బంది పడుతున్నారు. పెడన పట్టణ, రూరల్ మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత, 51 మండల పరిషత్, 7 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1834 బాలురు, 2468 బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలల్లో ఆయాలు 70 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు కేవలం రూ.6 వేలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుంది. అయితే వీరందరికీ ఈ ఏడాది మార్చి నుంచి నేటి వరకు దాదాపు ఐదు నెలలకు పైగా జీతాలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీంతో చేసేదిలేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి కుటుంబ పోషణ నిర్వహించాల్సి వస్తోంది. రోజుకు కనీసం 200 రూపాయలకే ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలో పనిచేస్తున్నామని, అయినప్పటికీ ఇచ్చే అరకొర గౌరవ వేతనం కూడా అందడం లేదంటూ వాపోతున్నారు. దీనివలన పూట గడవడమే కష్టం అయిపోతుందంటూ బోరును వినిపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేసి, ప్రతి నెల మొదటి వారంలోనే తమ జీతాలు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

గిరిజన విద్యార్థులకు డిఎస్‌సి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సికి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారు కష్ణా జిల్లాలోని అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు 30 మందికి కోచింగ్ సెంటర్స్ ద్వారా డిఎస్‌సి ఉచిత కోచింగ్‌ను అందించాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అదికారి, కృష్ణా, మచిలీమట్నం వారికి ఆదేశాలు జారిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తెలిపారు. జిల్లాలోని అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ కాంపౌండ్ నందు గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి, కష్ణా, మచిలీమట్నం వారి కార్యాలయమునకు ఈ క్రింది తెలిపిన అర్హత ప్రమాణాల ప్రకారము జతపరచి ఈ నెల12 తేదీ సాయంత్రం 5.30 గంటల్లోపు సమర్పించాలన్నారు. బిఈడి, డిఎడ్ పూర్తి చేసిన, టెట్ ఉత్తీర్ణులైన ఎస్‌టి నిరుద్యోగ అభ్యర్థులందరూ డిఎస్‌సి కోచింగ్‌కు అర్హులన్నారు. అభ్యర్థులు డిగ్రీ, బిఈడి, ఇంటర్, డిఎడ్‌లో పొందిన మార్కుల ప్రకారం తయారు చేయబడిన మెరిట్ జాబితా ఆధారంగా మరియు టెట్ (లేదా) సాధ్యాసాధ్యాల ప్రకారం ఏదైనా స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఉత్తీర్ణత సాధించి ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాలకు 9502082 159, 7794927921 ,7993587130 నెంబర్లకు సంప్రదించాలన్నారు.



డ్రెయిన్ పూడికతీత

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి 10వ వార్డులో డ్రైనేజీ మట్టి గుట్టలు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నాయని గ ఉప సర్పంచ్ ముమ్మనేని నానికి వార్డు సభ్యులు తెలియజేయడంతో మట్టి గుట్టలు తరలించేందుకు ఆర్థిక సహకారం అందించారు అందించారు సహకారంతో తొలగించారు. ప్రొక్లెయిన్‌తో తొలగించిన మట్టిని పంచాయితీ ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ పనులను ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, మాజీ వార్డు సభ్యుడు వేముల హరికృష్ణ, స్థానిక పెద్దలు బుల్లా కిషోర్, షేక్ రసూల్, తెలుగునాడు నేత కైతేపల్లి దాస్ తదితరులు ఉన్నారు.


ప్రజా సమస్యలపై పోరాడతాం

ప్రజాశక్తి-పమిడిముక్కల: వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఆయన ఎప్పుడూ పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉంటారని పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని లంకపల్లి గ్రామంలో ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో పరాజయాన్ని మర్చిపోయి ప్రజాసేవకు, పార్టీకి కట్టుబడి ఉండాలన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి రాంబాబు, కనుమూరు వెంకటేశ్వర, రమేష్ పాల్గొన్నారు.



ఎంపిని కలిసిన వెంకట్

ప్రజాశక్తి-గన్నవరం: మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరిని ఆదివారం అఖిల భారత శ్రీకృష్ణ దేవరాయ సంఘం నేషనల్ కన్వీనర్,హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్దాంతాలు నమ్మి రాష్ట్రంలో ప్రజలు కులమతాలకు అతీతంగా విజయానికి కృషి చేసారన్నారు.



గ్రీనరీ అభివృద్ధికి చర్యలు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బందరులో గ్రీనరీ అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి ఆదివారం సాయంత్రం స్థానిక 2వ డివిజన్ మాచవరంలో 500 కే.ఎల్. ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ పనులు, అనంతరం 50 డివిజన్ డ్రైవర్స్ కాలనీలో 5 ఎంఎల్‌డి సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమత్ ఫేస్-1 కింద 2014-19 మధ్య 16 కోట్లతో చేపట్టిన మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులు గత ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడం వల్ల 5 కోట్లు అదనంగా వ్యయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పనులు సంపూర్ణంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కొద్దిపాటి వర్షానికే నగరంలో పలు ప్రాంతాలు ముంపునకు గురి కావడం, గత పాలకులు గత ఐదేళ్లలో నగర అభివద్ధిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. దీని నివారణకు డ్రైనేజీలలో పూడికతీత పనులు ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు, మచిలీపట్నం నగరంలో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్తు, సమస్యల శాశ్వత పరిష్కారం తోపాటు నగరంలో గ్రీనరీ అభివద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు చేపడతామన్నారు. బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రానున్న రెండేళ్లలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, తాగునీటి సమస్య పరిష్కరించడం లక్ష్యంగా తగిన ప్రణాళికలు రూపొందించడంతో పాటు, కేంద్రం నుండి మనకు రావలసిన నిధులు అమృత్ స్కీం కింద, 15వ ఆర్థిక సంఘం నిధులు తేవడానికి కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, పబ్లిక్ హెల్త్ డిఇ రాంప్రసాద్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న బుద్ధా వెంకన్న

వల్లభనేని వంశీ పిరికిపందలా పారిపోయాడు : బుద్ధా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పిరికిపంద అని మాజీ ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న మండిపడ్డారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వంశీ గన్నవరం ఖాన్ దాదా అని ఎద్దేవా చేశారు. అధికారం అడ్డం పెట్టుకొని చాలా ఇష్టం వచ్చినట్టు ఆయన ప్రవర్తించాడని, అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్ బాబు, కుటుంబ సభ్యుల మీద అనేక మాటలు మాట్లాడాడని అన్నారు. గన్నవరంలో టిడిపి కార్యాలయం తగలబెట్టి పారిపోయాడని అన్నారు. పరిటాల రవి అనుచరుడివని ప్రగల్భాలు పలికిన వంశీ ఆఖరికి పరిటాల రవి ఆస్తులు కూడా దోచుకున్నాడని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేయకుండానే సోషల్ మీడియాలో అరెస్టు చేశారని ప్రచారం చేయించారని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, కొట్టేటి హనుమంతరావు, సాంబశివరావు, కొండయ్య పాల్గొన్నారు.



కల్తీ మాంస విక్రయాలు

ప్రజాశక్తి - నందిగామ : బహిరంగ ప్రదేశాల్లో రోడ్డు పక్కన నందిగామలో పాత బస్టాండ్ జాతీయ రహదారిపై యథేచ్ఛగా కల్తీ మటన్ అమ్ముతున్నారు. రోగాలు వచ్చి చనిపోయిన గొర్రెలను నందిగామ మార్కెట్ యార్డులో శనివారం కొనుగోళ్లు చేసి ఆదివారం తెల్లవారు జామున కోసి అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. జాతీయ రహదారి పక్కన చనిపోయిన గొర్రె, మేకపోతులను విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో ఉంటున్నారు. కల్తీ మటన్ తిని ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. కల్తీ మాంసం విక్రయదారులు కోట్లకు పడగలెత్తున్నారు. నందిగామలో యథేచ్ఛగా కల్తీ మటన్ రోడ్డు పక్కన అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. నందిగామలో కల్తీ మటన్ విక్రయాలు ప్రతి రోజు లక్షల రూపాయల పైబడి జరుగుతుంది. నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వచ్చిన కొన ఊపిరితో ఉన్న గొర్రెలు, మేకలను మటన్ మాఫియా తక్కువ ధరకు కొనుగోలు చేసి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అక్రమంగా మంగళవారం, బుధవారాలలో రవాణా చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కల్తీ మటన్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నందిగామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నేడు జీ తెలుగులో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎప్పటికపుడు సరికొత్త కార్యక్రమాలను అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 5వ తేదీ నుండి ప్రత్యేక వినోద కార్యక్రమాలతో పాటు దారావాహిక కార్యక్రమాలను అందిస్తున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.పూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన జీ తెలుగులో కలవారి కోడలు కనకమహాలక్ష్మీ, సరికొత్త దారావాహిక కార్యక్రమాన్ని అందిస్తున్నామని, సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగు ఛానల్‌లో ప్రసారమవుతుందని తెలిపారు. అలాగే వీటితో పాటు పలు వినోద కార్యక్రమాలను కూడా ప్రసారమవుతాయని తెలిపారు.

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు

కనెక్షన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు !

-45వ డివిజన్ రోటరీ నగర్ వాసులు



రోటరీ నగర్ ప్రాంతం

రోటరీనగర్ వాసులు వేడుకుంటున్నారు.

ప్రజాశక్తి - భవానీపురం :

అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు కానీ ఏళ్లు గడుస్తున్నా ఇంటింటికీ కనెక్షన్లు ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని, డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి తమ ఇబ్బందులు తొలగించాలని 45వ డివిజన్ రోటరీ నగర్ వాసులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

మా ప్రాంతంలో సుమారుగా 15 సంవత్సరాల క్రితం భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు ఏర్పాటు చేశారు. కాని ఇప్పటి వరకు వ్యక్తిగత డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వలేదని వారు వాపోతున్నారు. ఇంటింటికీ కనెక్షన్లు ఇవ్వడం లేదో తెలియడం లేదంటూ స్థానికులు 'ప్రజాశక్తి' వద్ద వాపోయారు. రెండు పర్యాయాలు నూతన కాంక్రీటు రోడ్డు వేశారని, రోడ్లు వేసినా ప్రతి సారి మధ్య ఉన్న జంక్షన్ వద్ద పైకి ఎత్తు పెంచుతున్నారు కానీ, వ్యక్తిగత డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో సంబంధిత అధికారులకు విన్నవించినా కొంత సమయం పడుతుందంటూ, సమస్య పరిష్కరించలేదని అంటున్నారు. నగరపాలక సంస్థకు అన్ని రకాల పన్నులు కడుతున్నా ఇంటింటికీ భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా మా ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నట్లు చెబుతున్నారు. మాకు ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సిమెంటు వరలతో ఉన్నదని, దీనివలన అవి నిండిన ప్రతి సారి ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా పూడిక తీయించాల్సిన పరిస్థితి నెలకొంటోందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ తలరాతలు మారటం లేదంటున్నారు. ఇప్పటికైనా పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, విఎంసి కమిషనర్ దృష్టి పెట్టి తమ ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని

ఇంటింటికీ భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు ఇబ్బంది
నక్క గోపాలరావు (స్థానికుడు)



45వ డివిజన్ రోటరీనగర్ తదితర ప్రాంతాల్లో 15 ఏళ్ళ క్రితం భూగర్భ డ్రైనేజీ లైన్లు వేశారు, కానీ ఇంటింటికీ కనెక్షన్లు ఇవ్వలేదు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. అన్ని రకాల పన్నులు కట్టించు కుంటున్నారు గానీ మా సమస్యలను పరిష్కరించే నాధుడు కనిపించటం లేదు.

ఎన్నికల సమయంలో హామీలిస్తారు, తరువాత కనబడరు :
రమ్య (స్థానిక మహిళ) :



45వ డివిజన్ రోటరీనగర్ కొద్దిపాటి వర్షాలకే ముంపుకు గురయ్యేది. అయితే ప్రధాన డ్రైన్లు పెద్దవి చేసి, రోడ్లు ఎత్తు పెంచారు. కానీ చాలా కాలం క్రితం భూగర్భ డ్రైనేజీ లైన్లు వేశారు. కానీ ఇంటింటికీ కనెక్షన్లు ఇవ్వటం మరిచారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో హామీ లిస్తారు, తరువాత కనబడరు.

నగరంలో వాస్క్యులర్ వాక్‌థాన్



వాక్‌థాన్‌లో పాల్గొన్న వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రక్త నాళాల జబ్బుల గురించి ప్రజలు అవగాహన పెంచుకోవాలని, వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఎల్‌ఎలు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం, నడక, యోగా చేయడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈ వాక్‌థాన్‌ను నిర్వహిస్తున్నారని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ వాక్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నేషనల్ వ్యాస్క్యులర్ డేను పురస్కరించుకొని వ్యాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రజావైద్యశాల వ్యాస్క్యులర్ సర్జన్‌లు డాక్టర్ మాకినేని కిరణ్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ రత్న శ్రీ ఆధ్వర్యంలో నగరంలో వాక్‌థాన్ నిర్వహించారు. రక్తనాళాల జబ్బులు, వాటి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుంచి నిర్వహించిన ఈ వాక్‌థాన్ కార్యక్రమానికి ఎంఎల్‌ఎలు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, డాక్టర్ నందమూరి తారకరామారావు వైద్య సేవా ట్రస్ట్ సిఇఒ లక్ష్మీ షా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక భయంకరమైన వ్యాధి నుంచి ప్రజలను కాపాడటానికి, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, స్ఫూర్తిని నింపేందుకు వ్యాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాక్‌థాన్‌ను నిర్వహించారన్నారు. ఒకసారి ఈ వ్యాధి వస్తే, నివారించడం సాధ్యం కాదని, ముందు నుంచి రాకుండా చూసుకోవాలన్నారు. రోజుకో గంట సేపు నడక వ్యాయామం చేసి, వ్యాధులను కొంత మేర ఆపవచ్చని చెప్పారు. ధూమపానం, మద్యపానం చేయకూడదని, శాఖాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని అన్నారు. రోజూ వ్యాయామం, నడక చేయడం వల్ల మన జేబులో ఉన్న డబ్బులు ఏమి ఖర్చు కావని, మన శరీరంలో ఉన్న కొవ్వు మాత్రమే ఖర్చు అవుతుందని అన్నారు. వ్యాస్క్యులర్ సర్జన్‌లు డాక్టర్ మాకినేని కిరణ్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ రత్న శ్రీ మాట్లాడుతూ మందులు వేసుకుంటే వ్యాధి తగ్గిపోతుందని అందరూ భావిస్తారని, వ్యాధి తగ్గాలంటే మందులతో పాటు మన వైపు కృషి చేయాలని అన్నారు. ఇవ్వన్నీ చేస్తే కాళ్ళు నల్లబడటం, గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే రిస్క్ తగ్గుతుందన్నారు. నూనెపదార్ధాలు, వేపుడు పదార్ధాలు, కొవ్వు పదార్ధాలు తగ్గిస్తేనే, వ్యాధి రాకుండా నియంత్రించవచ్చన్నారు.

ఉద్యమాల పాట 'వడ్లమూడి'

శతజయంతి సభలో ప్రజాకవి కె. దేవేంద్ర



సభలో మాట్లాడుతున్న ప్రజాకవి కె.దేవేంద్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కళారంగానికి ప్రాథమిక ఆయుధం పాటని, అటువంటి పాటని ఒకనాటి ఉద్యమ అవసరాలకు ఆయుధంగా మలచిన ప్రజాకవి వడ్లమూడి అని, ప్రముఖ కవి కె.దేవేంద్ర పేర్కొన్నారు. ఒకతరం ప్రజాకవి, రచయిత, రైతు నేత, అమరజీవి వడ్లమూడి నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవంలో భాగంగా ఆదివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 'ఆట-పాట-మాట' కార్యక్రమం ప్రజానాట్యమండలి, వడ్లమూడి బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేవేంద్ర మాట్లాడుతూ, 'వడ్లమూడి వేలు పట్టుకుని తన పాట ప్రయాణం మొదలయిందని' సగర్వంగా ప్రకటించారు. కవిగా వడ్లమూడి స్పృశించని అంశం లేదని, గురజాడ 'దేశభక్తి' గీతానికి సరిసమానమైన 'సందేశం' గీతాన్ని వడ్లమూడి రచించారని, ఎమర్జెన్సీ కాలంలో నాటి దుశ్చర్యలను నిరసిస్తూ 'మారాజులొచ్చారు' (రంగి) నృత్యరూపకాన్ని రచించి రాష్ట్రమంతా ప్రదర్శనలిచ్చారని పేర్కొన్నారు. రచయితగా ఆయన మాక్సిం గోర్కీ 'అమ్మ'ను నాటకీకరించడంతో పాటు, ఎన్నో నాటకాలు, నాటికలను రచించారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కళా, సాహిత్య రంగాలకు చెందిన వడ్లమూడి సహచరులు పలువురు అయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన ప్రజా కళాకారులు వడ్లమూడి రచించిన గీతాలను ఆలపించి పలు నృత్య రూపకాలను ప్రదర్శించారు. యనమలకుదురుకు చెందిన ఎస్.పి.డాన్స్ అకాడమీ, ఉయ్యూరు ఆర్.జె.డాన్స్ అకాడమీలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన 'సందేశం', 'పల్లెలో పనివాడా' నృత్యరూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



ఆకట్టుకునే నృత్యరూపకాలు





సభకు హాజరైన కవులు, కళాకారులు